## రైతులకు అండగా రైతునేస్తం

హైదరాబాద్,రైతులకు సూచనలు,సలహాలు ఇస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమమే 'రైతు నేస్తం'. దశలవారీగా 3 సంవత్సరాల్లో 2,601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ. రూ.97 కోట్లు కేటాయించారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ. 4.07 కోట్లు విడుదల చేసింది ప్రభుత్వం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :21 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 08-03-2024 | పేజీలు:4 వెల: 2.00


## కొత్త ఎమ్మెల్సీ నియామకం చేపట్టండి..




హైదరాబాద్,ఎమ్మెల్సీల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్సీల పేర్లను మళ్లీ కేబినెట్‌లో ప్రతిపాదించి గవర్నర్‌కు పంపాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది.దాసోజు శ్రవణ్, సత్యనారాయణల నియామకాన్ని కొట్టి వేసే అధికారం గవర్నర్‌కు లేదని హైకోర్టు తెలిపింది. కేబినెట్‌కు తిప్పి పంపాలి తప్ప తిరస్కరించొద్దని హైకోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే కోదండరామ్, అలీఖాన్‌ల నియామకాన్ని కొట్టివేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణను కేబినెట్ నామినేట్ చేసింది. వీరి పేర్లను గవర్నర్ తమిళి సై ఆమోదానికి పంపారు. అయితే గవర్నర్ తమిళిసై వీరిద్దరికి గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసే అర్హతలు లేవని తిరస్కరించారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల జరగడం, కొత్త ప్రభుత్వం ఏర్పడడం చకచకా జరిగిపోయింది.

తమ పేర్లను గవర్నర్ ఆమోదిం చకపోవడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని కోర్టుకు తెలిపారు.కేబినెట్ నిర్ణయాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ కు లేదని పేర్కొన్నారు. వీరి పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ పిటిషన్ పై హైకోర్టు ఏ విషయం తేల్చేవరకూ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను ఎంపిక ఉండబోదని రాజ్ భవన్ వర్గాలు చెప్పాయి. కానీ ఇంతలో ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్ పేర్లను కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాకు ప్రతిపాదించింది. ఈ సిఫార్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. తమ పిటిషన్ పెండింగ్ లో ఉండగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను ఆమోదించడంపై దాసోజు శ్రవణ్ , సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ పిటిషన్ పై తదుపరి విచారణ వరకు ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం వద్దని హైకోర్టు ఆదేశించింది. తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం ఎమ్మెల్సీల పేర్లను మళ్లీ కేబినెట్‌లో ప్రతిపాదించి గవర్నర్‌కు పంపాలని ఆదేశాలు జారీ చేసింది.

## బెంగళూరులో నీటి సంక్షోభం...

బెంగళూరు:సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగళూరు ఎన్నో ఐటీ సంస్థలకు నెలవు. ప్రపంచ స్థాయి ప్రముఖ సంస్థలు బెంగళూరు కేంద్రంగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అయితే వేసవి కాలం ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభం కాకముందే బెంగళూరులో నీటి సంక్షోభం తలెత్తింది. ఇక వేసవిలో ఎలాంటి పరిస్థితి ఉంటుందోనని నగర ప్రజలు బెంబేలెత్తుతున్నారు.సకాలంలో వర్షాలు కురవ సాగు, తాగు నీటికి కర్ణాటకలో ఇబ్బందులు తలెత్తాయి. కావేరి నదిలో నీరు కూడా లేకపోవడంతో ఈ ఇబ్బందులు రెట్టింపయ్యాయి. నీళ్ల దొరక్క చాలా ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెంగళూరుతోపాటు రాష్ట్రం మొత్తం మీద 236 తాలూకాల్లో 223 తాలూకాలు కరువు బారిన పడ్డాయి. 219 తాలుకాల్లో కరువు ప్రభావం చాలా ఎక్కువగా ఉందని స్వయంగా ప్రభుత్వమే వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా బెంగళూరు ప్రస్తుతం యల్హాంక, కనకపుర, వైట్ ఫీల్డ్‌లో నివసించే వారికి నీటి కొరత తీవ్రంగా వెంటాడుతుందని చెబుతున్నారు. బెంగళూరులోని ఓ హౌసింగ్ సొసైటీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో నివసించే వారిలో ఎవరైనా నీరు ఎక్కువగా ఉపయోగిస్తే.. వారికి రూ.5 వేలు జరిమానా విధిస్తామని బాంబుపేల్చింది. బెంగళూరులో పరిస్థితి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ట్యాంకర్ల యజమానులు మార్చి 7న తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద వివరాలను నమోదు చేసింది. మరోవైపు నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రూ.556 కోట్లు ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బెంగళూరు రూ.లను ప్రజల కోసం తమవంతుగా 10 కోట్లు అందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఆయన ఉన్నారు. ఖాళీ పాల ట్యాంక నీటి నిల్వలు, సరఫరా కోసం ఉపయోగించబడ్డాయి. తన నివాసంలోని బోరు బావి కూడా ఎండిపోయిందని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలిపారు. నీటి డిమాండ్‌ను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి సరఫరా జరిగేలా చూస్తామన్నారు. బెంగళూరు నగరానికి రామనగర, హెూస్ కోట్, చన్నపట్న,



మాగాడి వంటి పట్టణాల నుంచి ట్యాంకర్లు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కాగా కొన్ని ట్యాంకర్లు రూ. 600కు నీటి సరఫరా చేస్తుండగా.. వ్యాధి రూ.3 వేల వరకు ప్రజల నుంచి దండుకుంటున్నాయి. నీటి కొరతతో ఒక్కొక్కరికి ఒక్కో వ్యాన్ మాత్రమే ఇచ్చారు. బెంగళూరులో నీటి కొరతను తీర్చలేని పరిస్థితులకు బీజేపీ ప్రభుత్వమే కారణమేన శివకుమార్. నగరంలో మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో మేకేదాటు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని పాదయాత్ర చేసినా.. కేంద్రం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత సంక్షోభాన్ని తీసుకుని అయినా ఈ ప్రాజెక్టు అనుమతులు ఇవ్వడానికి. మరోవైపు తాము పడుతున్న నీటి బాధలను బెంగళూరు వాసులు సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. నీటి ఎద్దడి నేపథ్యంలో నీళ్లను ఆదా చేయడానికి ప్రెస్టీజ్ ఫాల్కన్ సిటీ అపార్ట్ మెంట్ వాసులు డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసులు వాడడానికి ఓ నెటిజన్ ??పోస్టు చేశారు. ముఖం, చేతులు కడుక్కోవడానికి వెట్ పేపర్లు వినియోగిస్తున్నామని వివరించారు. ఇప్పుడే ఇలావుంటే.. ఏప్రిల్, మే నెల గురించి తల్చుకుంటేనే భయమేస్తోందని బెంగళూరు వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహబూబ్ నగర్ ఎంపీ సీటులో రేవంత్ మార్క్ రాజకీయం !



హైదరాబాద్,పాలమూరు ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాసరెడ్డిని కేసీఆర్ ప్రకటించారు. ఆయన యాక్టీవ్ గా లేకపోయినా.. పోటీకి పెద్దగా ఆసక్తి చూపకపోయినా మళ్లీ ఆయనే పోటీ చేస్తారని ప్రకటించారు. నిజానికి మన్నె శ్రీనివాసరెడ్డి ఎంపీ అయినా ఆయన తరపున రాజకీయం చేసింది మన్నె జీవన్ రెడ్డి. ఆయన సోదరుడి కుమారుడు. ఇప్పుడే జీవన్ రెడ్డిని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు రేవంత్ రెడ్డి. ఎంఎస్ఎన్ ఫార్మా డైరెక్టర్ అయిన మన్నె జీవన్ రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ టౌన్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు చేసిన పనులకు బిల్లులు రాక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీల సమస్యల పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని సూచించారు. "మీరు జీవన్‌రెడ్డిని గెలిపిస్తే.. రాష్ట్రానికి, జిల్లాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఆయన చేస్తారు" అని సీఎం హామీ ఇచ్చారు. 2021 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాశిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పా ర్టీలో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. మొత్తం ఓట్లు 1445 ఉంటే బీఆర్ఎస్ తరపున పార్టీ బీ ఫారం మీద గెలిచింది 1006 మంది ఉన్నారు. వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వారు ఉన్నారు. అందరూ బీఆర్ఎస్ కు ఓటేస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలుస్తారు. కానీ ఇప్పుడు రాజకీయం మారిపోయింది. అందుకే బీఆర్ఎస్ పోటీ పెడుతుందా లేదా అన్నది కూడా సందేహంగా మారింది.

### పాడిపశువులకు దాణా కొరత

చిత్తూరు,పాలఉత్పత్తిలో జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో వుంది. అయితే దానికి తగ్గట్టుగా పాడి పశువులకు పశుగ్రాసం అందడం ఇబ్బందిగా ఉంది. జిల్లాలో పాడి రైతుకు అప్పుడే కష్టకాలం మొదలైంది. మార్చి ప్రారంభంలోనే ఎండుగడ్డికి కొరత ఏర్పడడంతో నాలుగైదు నెలల పరిస్థితి ఎలా ఉంటుందో అని పాడిరైతులకు ఆందోళన కల్గిస్తోంది. మార్చి నుంచి జూన్ వరకు ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో ఎండుగడ్డి కూడా దొరకని పరిస్థితి ఎదురవుతుంటుంది. రానున్న 90 రోజులకు అంటే మార్చి నుంచి మే నెలాఖరు వరకు పశుగ్రాసం అవసరం. పశుగ్రాసం కొరత తీర్చడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది అమలు చేసిన పథకాలన్నీ ప్రస్తుతం అమలులో వున్నా నామమాత్రంగానే కొనసాగుతునాయి. పడమటి మండలాల్లో పశుగ్రాసం కొరత తీవ్రంగా వుంది. దాంతో తూర్పు ప్రాంతానికి చెందిన శ్రీకాళహస్తి, ఏర్పేడు, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం తదితర మండలాలనుంచి ఎండుగడ్డిని లారీలు, ట్రాక్టర్లలో తెచ్చుకుంటున్నారు. అక్కడి వ్యాపారులు పడమటి మండలాలకు తీసుకొచ్చి ఒక ట్రాక్టరు ఎండుగడ్డి

## పాలమూరు పాలిట శాపాలుగా చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు

సంగారెడ్డి: మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే కారణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు (హరీష్ రావు) అన్నారు. సీఎం రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలన్నారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు పాలమూరు పాలిట శాపాలుగా మారాయని. పాలమూరు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంగారెడ్డిలో పార్టీ నాయకులతో కలిసి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. పాలమూరు వలసలకు కారణం టీడీపీ, కాంగ్రెస్‌లేనన్నారు. గత పార్టీల ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదని చెప్పారు.కాంగ్రెస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులుగా మార్చారని. ఆ పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారని చెప్పారు. పాలమూరును పచ్చబడేలా చేసింది కేసీఆరేనని స్పష్టం చేశారు. పాలమూరుకు మళ్లీ వలసలు తిరిగొచ్చాయి. 2014కు ముందు పాలమూరు ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని ప్రశ్నించారు. పాలమూరును ఆనాడు చంద్రబాబు దత్తత తీసుకున్నారని, పదేండ్లు అధికారంలో ఉన్నా చంద్రబాబు పాలమూరుకు చేసిందేమీ సహాయమన్నారు. పాలమూరు కరువుతో కాంగ్రెస్, టీడీపీ రాజకీయాలు చేశాయని. తాము పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు సాధించామని, కాలువలు తవ్వాలని ప్రభుత్వానికి సూచించారు.పోతిరెడ్డిపాడు నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీళ్లు తీసుకెళ్తుంటే రేవంత్ మాట్లాడలేదని. నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని. 30 ఏండ్లలో కల్వకుర్తి ఆయకట్టు కిద 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, బీఆర్ఎస్ హయాంలో అదే కల్వకుర్తి కింది 3 లక్షల 7 ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పారు. నెట్టంపాడు కింద ఆనాడు 2700 ఎకరాలకు నీరివ్వగా, మహబూబ్ నగర్ జిల్లాలో తారు 6 లక్షల 50



వేల ఎకరాలకు నీళ్లిచ్చామని చెప్పారు.కాంగ్రెస్, టీడీపీ హయాంలో పాలమూరు నుంచి ప్రజలు వలస వెళ్లారని, కేసీఆర్ పాలనలో వలసలు వెళ్లిన ప్రజలు పాలమూరుకు తిరిగి వచ్చారని చెప్పారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ముందుకు తీసుకెళ్లారు. ఉమ్మడి పాలనలో ఒక్క మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, కానీ తాము పాలమూరు జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు, టీచింగ్ దవాఖానలు ఇచ్చామని గుర్తుచేశారు.సీఎం రేవంత్ రెడ్డి తన పౌరుషాన్ని పాలనలో చూపెట్టాలని ఎద్దేవాచేశారు. ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్టే నోటికొచ్చినట్టు మాట్లాడొద్దని సూచించారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. కేసీఆర్ కిట్లు తెస్తే.. రేవంత్ రెడ్డి తిట్లలో పోటీ పడడం. తన ఎత్తు గురించి రేవంత్ అనుచిత వ్యాఖ్యలు కూడా ఉన్నాయి, తాను కూడా ఆయన ఎత్తు గురించి మాట్లాడగలనని.. కానీ తనకు విలువలు ఉన్నాయని చెప్పారు. ఎవరెంత ఎత్తు ఉన్నారో ప్రజలకు అవసరం లేదు.

## చంద్రబాబు అంటే మోసలు,వంచనలే



కశింకోట,చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో 'వైఎస్సార్ చేయూత' నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సీఎం జగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో మాట్లాడారు."మహిళా దినోత్సవం ముందురోజు అక్క చెల్లెమ్మలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉంది. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ముందుడుగు వేశాం. అక్కచెల్లెమ్మల సాధికారితకు దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా చేయూత అందించాం. వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరింది. 14 రోజుల పాటు చేయూత నిధుల కార్యక్రమం కొనసాగుతోంది" అని సీఎం జగన్ చెప్పారు.చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుంది. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ సీఎం ధ్వజమెత్తారు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చిన మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు."2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే తినేసే పులిని ఇంటికి తెచ్చుకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్ధాలు చెబుతారు. కేజీ బంగారం, ప్రతీ ఇంటికీ బెంజ్‌కారు ఇస్తామంటారు. చంద్రబాబు, దత్త పుత్రుడు కలిసి మేనిఫెస్టో పేరుతో మోసం చేస్తారు. రాబోయే రోజుల్లో మరిన్ని అబద్ధాలు చెబుతారు" అంటూ సీఎం ఉద్ఘాటించారు.గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మల కోసం ఏరోజు ఆలోచించలేదు. అక్క చెల్లెమ్మలకు చేయూతనిచ్చి చేయి పట్టుకుని నడపిస్తున్నాం. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ ఆర్థిక సాయం అందించాం. అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా కల్పించినందుకు గర్వపడుతున్నా. 1,68,018 మంది అక్క చెల్లెమ్మలు కిరణా దుకాణాలు నడుపుతున్నారు. 3,80,466 మంది అక్కచెల్లెమ్మలు ఆవులు, గేదెలు కొన్నారు. 1,34,514 మంది గొర్రెలు, మేకలు పెంపకం చేస్తున్నారు. ఇప్పుడు 26,98,931 మందికి రూ.5,060 కోట్లు జమ చేస్తున్నాం" అని సీఎం పేర్కొన్నారు.వైఎస్సార్ చేయూత పథకంతో అందించిన మొత్తం రూ.19,189.60 కోట్లు. మనది మహిళా పక్షపాతి ప్రభుత్వం. అమ్మ ఒడి పథకంతో 53 లక్షల మంది తల్లులకు అండగా నిలిచిన ప్రభుత్వం మనది. పిల్లల చదువుల కోసం ఈ స్థాయిలో అండగా నిలిచిన ప్రభుత్వం మరెక్కడా లేదు. గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మలకు ఇలాంటి మేలు చేసిన చరిత్రే లేదు. గతంలో ఎన్నడూ జరగని విధంగా అక్కచెల్లెమ్మలకు మేలు చేశాం. అక్కచెల్లెమ్మల పిల్లలు పెద్ద చదువులు చదివితేనే వారి తలరాతలు మారతాయి.పిల్లల చదువులు కోసం తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదు. గత ప్రభుత్వం అక్కచెల్లెమ్మలను మోసం చేసింది" అని సీఎం మండిపడ్డారు.గత ప్రభుత్వంలో ఇలాంటి పథకాలు ఉన్నాయా? ఆలోచన చేయమని కోరుతున్నా. వైఎస్సార్ చేయూత లాంటి పథకాలు గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు?ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. అక్క చెల్లెమ్మల పేరిట 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 58 నెలల కాలంలో గొప్పగా అడుగులు వేశాం. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చేశాం. చేయూత ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.75 వేలు ఇస్తున్నాం. వైఎస్సార్ చేయూతతో ప్రతి మహిళకు ఆర్థిక స్వాలంబన చేకూరింది" అని సీఎం చెప్పారు.

## చౌకధరల దుకాణాలపై పౌరసరఫరాల శాఖ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్: లబ్ధిదారులకు అందాల్సిన రేషన్ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పడుతుండటంతో చౌక ధరల దుకాణాలపై పౌరసరఫరాల శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పెద్దసంఖ్యలో బినామీ డీలర్లు ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో డీలర్‌షిప్‌ల ప్రక్షాళనకు చర్యలు మొదలుపెట్టింది. రేషన్ 'లాగిన్'ను కుటుంబ సభ్యులకే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా 17వేల మందికిపైగా రేషన్ డీలర్లు ఉన్నారు. ఇందులో పలువురు తమ రేషన్ దుకాణాల్ని అనధికారికంగా ఇతరులకు అప్పగించినట్లు ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారం వెనుక పెద్దమొత్తంలో చేతులు మారినట్లు సమాచారం. గత ఏడాది డిసెంబరు నుంచి ఫిబ్రవరి రెండో వారం వరకు.. రెండున్నర నెలల వ్యవధిలో అక్రమంగా తరలిస్తున్న 7,629 టన్నుల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. బాధ్యులపై కేసులు పెడుతూనే ప్రక్షాళనకు పౌరసరఫరాల శాఖ ఉపక్రమించింది.

### లోగుట్టు అందులోనే

రేషన్ దుకాణాలకు వచ్చే లబ్ధిదారులకు బియ్యం, చక్కెర వంటి సరకులు ఇవ్వాలంటే ఈ-పాస్ మిషన్‌లో డీలర్ తన వేలిముద్ర ద్వారా లాగిన్ కావాలి. అనారోగ్యం, ఇతర సందర్భాల్లో పౌరసరఫరాల శాఖ ప్రత్యేక వెసులుబాటు ఇచ్చింది. డీలర్ ప్రతిపాదించిన మరో ముగ్గురికి రేషన్ 'లాగిన్' ఇచ్చింది. తమ బంధువుల పేరుతో కొందరు బినామీల్ని రంగంలోకి దించారు. హైదరాబాద్



సహా రాష్ట్రంలో ఇతర నగరాలు, పట్టణాల్లో బినామీ డీలర్లు గణనీయ సంఖ్యలో ఉన్నట్లు కొద్ది వారాల క్రితం పౌరసరఫరాల శాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి విచారణకు ఆదేశించిన ఈ శాఖ రేషన్ 'లాగిన్'కు సంబంధించి నిబంధనల్ని మార్చింది. ఇటీవల సర్క్యులర్ జారీ చేసింది. గతంలో ఒక రేషన్ దుకాణానికి డీలర్‌తో కలిపి మొత్తం నాలుగు 'లాగిన్'లు ఇవ్వగా ఇప్పుడు మూడుకు కుదించినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. డీలర్‌తో పాటు లాగిన్ ఇచ్చే మరో ఇద్దరు రక్త సంబంధీకులై ఉండాలి. భార్యా లేదా భర్త, పిల్లలకే అవకాశం. సోదరులు, అక్కాచెల్లెళ్లకు ఇవ్వరు. డీలర్‌కు పెళ్లి కాకపోతే అతనితో పాటు తల్లిదండ్రులకు అవకాశం ఉంటుంది.

## సంపాదకీయం

**శుక్రవారం 08-03-2024**

# ఇదీ జుమ్లాయేనా?

ఎట్టకేలకు 11 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వెలువడిన హౌస్ హెూల్డ్ ఎక్స్‌పెండేచర్ సర్వే రిపోర్టు ప్రకారం దేశంలో పేదరికం ఐదు శాతం తగ్గిందని నిటిఅయోగ్ చెబుతున్నది. కానీ ఇదే నిటిఅయోగ్ 'మల్టీ డైమె నేషనల్ పావర్టీ ఇండెక్స్' రిపోర్టులో దేశంలో పేదరికం 11.28 శాతం ఉన్నదని. ఇవి రెండు సర్వేలు కూడా 2022-23కు సంబం ధించి చేసినవే. నీతిఅయోగ్ నివేదికకు ప్రాతిపదికలు ఏమిటో తెలియదు. పేదరికం ఐదు తగ్గిందంటూ అంటే, దేశంలో కేవలం 7కోట్ల మందే పేదలు ఉన్నారని చెప్తూ దేశంలో 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్ ఎందుకిస్తున్నట్టు? నరేంద్రమోడీ ఏలుబడిలో పదేండ్లలో ఏకంగా పాతికకోట్ల మంది దారిద్ర్యం నుంచి బయటపడ్డారంటున్న నిటిఅయోగ్ లెక్కలు కొద్దిరోజుల ముందు దావోస్ సదస్సులో ఆక్స్‌ఫామ్ అసమానతలమీద తన నివేదిక వెలువరించింది. శతకోటీశ్వరులు సహ స్రకోటీశ్వరులవుతున్న ఈ ప్రపంచం నుంచి దారిద్ర్యాన్ని తరిమి కొట్టడానికి మరో రెండువందలేండ్లు పడుతుందంటూ విమర్శించింది.గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి నెలవారీ తలసరి వ్యయం 2011-12, 2022-23 మధ్య వార్షిక వృద్ధి రేటు ఇది దాదాపు నాలుగు శాతం మాత్రమే. ఇదే కాలంలో పట్టణ ప్రాంతాల్లో కేవలం మూడు శాతం పెరుగుదల రేటు మాత్రమే నమోదైంది. ధనికుల, పేదల మధ్య దిగ్భ్రాంతికరమైన అసమానతల చిత్రం దాగి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఐదు శాతం మంది పేదలు ప్రతి నెలా ఒక్కొక్కరికి రూ.1373 ఖర్చు చేస్తుంటే, ధనవంతులైన ఐదు శాతం మంది ఒక్కో వ్యక్తికి రూ.10,501 ఖర్చు చేస్తున్నారు. అంటే ధనిక వర్గాలకు చెందిన వారు పేదల కంటే దాదాపు 8 రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఇది వారు విడుదల చేసి డేటా ప్రకారమే.తాజాగా వెలువడే ఇలాంటి నివేదికలు ఒక ఎన్నికల జుమ్లాలేమో! లోక్సభ ఎన్నికలముందు, అవి ముగిసేవరకూ ఇటువంటి తడక లెక్కలే ప్రజలముందుకు రావచ్చు. వేతనాలు తగ్గిపోతూ, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న కాలంలో, పేదరికం పెద్దఎత్తున నాశనమైందని, సమసిపోయిందని కేంద్రప్రభుత్వ సంస్థలు ఎలా చెబుతాయి? నీతిఆయోగ్ నివేదిక అయితే, దేశంలో సరైన వినియోగం ఎందుకు తగ్గింది, ప్రభుత్వం తన రేషన్ పథకాలను మరింత విస్తరిస్తూ 80కోట్లమందికి ఉచిత రేషన్ ఎందుకు ఇస్తున్నదనేదే అసలు ప్రశ్న. తమ పాలనలో పేదలు పాతికకోట్లు తగ్గారని చెప్పుకోవడం ఎన్నికల ముందు బీజేపీకి అవసరం కాబట్టే ఈ జిమ్మిక్కులు. పేదరికం, దారిద్ర్య నిర్మూలన పథకాలు కల్పన నిమిత్తం ప్రభుత్వాలు రూపాంతరం చెందుతున్న వాస్తవాల అధ్యయనానికై కమిటీలు వేస్తున్నాయి. మన దేశంలో కూడా వివిధ కాలాల్లో నియమించిన లక్డావాలా, సురేశ్ టెండూల్కర్, సి.రంగ రాజన్ కమిటీలు అటువంటివే. అవి ఆహారం, వినియోగము, ఖర్చు ప్రాతిపదికగా దారిద్ర్య రేఖ నిర్ణయిస్తాయి. ప్రపంచబ్యాంక్ అంత ర్జాతీయ దారిద్ర్యరేఖ నిర్ణయిస్తుంది. కనీస ఆహారం, దుస్తులు, ఆవాసం నీటిపై వ్యయమే ప్రతిపదిక. వైద్యం, విద్య రవాణా వగైరాలను ఇది తీసుకోదు. ఎన్ఎస్ఎస్ఓ ఏమి చెబుతున్నదంటే, 2011-12లో ఆమోదించిన దాని ప్రకారం ఒక వ్యక్తికి ఒక రోజుకు అయ్యే ఖర్చు రూ.32 అయితే ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకుంటే అది రోజుకు రూ.60లకు చేరుతుంది. ఎందుకంటే, గ్రామీణ భారత్‌లో ఐదు శాతం నుండి 10 శాతం జనాభా సగటు వ్యయం రూ.1782. నీటిఆయోగ్ ప్రకారం.. పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన లేదా సబ్సిడీకి గ్యాస్ సిలిండర్‌లు వంటి వాటి ద్వారా అందుతున్న ఆహార బదిలీలు, వాటి సబ్సిడీలను తీసుకుంటే, దారిద్ర్య బాధితులు ఐదు శాతం లోపే ఉంటారు. ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి వస్తువులను కూడా కలిపి చూడాలి అంటారు. ఎన్ఎస్ఎస్ఓ వారి తాజా కుటుంబ వినియోగ వ్యయం సర్వే (హెచ్‌సిఐఎస్) ప్రకారం, ఆహారం, పానీయాల మీద పేదలు పెడుతున్న గ్రామీణ ప్రాంతాల్లో 52.9 శాతం నుంచి 46.4 శాతం తగ్గింది. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో అది 39.2 తగ్గింది. అయితే నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను, ఆహారోత్పత్తుల ధరల్లో ఆకస్మిక ఎగుడు దిగుళ్లకు, పెరిగి కూర్చున్న విద్యుత్, ఆయిల్, వంటగ్యాస్ రేట్లు, విద్య, వైద్యం, రవాణా, ఇంటి అద్దెలు పెరుగుదల వగైరాలను తీసుకుని జీవన వ్యయాన్ని లెక్కిస్తే దారిద్ర్యాన్ని పెంచాల్సి ఉంటుంది. కాలంతో పాటు మనుషుల అవసరాలు వారు అట్టడుగు వారికైనా, మధ్య తరగతులవారికైనా పెరుగుతూ ఉంటారు. కేవలం కూడు, గూడు, బట్ట మాత్రమే మనిషిని ఈ 21వ శతాబ్దంలో సంతృప్తి పరచవు. దారిద్ర్యం తగ్గుదల ప్రభావం కాగితాలపై లెక్కల్లోగాక ఆ శ్రేణి ప్రజల జీవనంలో ప్రతిఫలించాలి.

# మంచి నీటితో వ్యాపారం చేస్తున్న మోడీ,జగన్ ప్రభుత్వాలు



విజయవాడ : అమృత్ పథకం పేరుతో విజయవాడలో నీటి ఎద్దడి బిగించి మోడీ, జగన్ ప్రభుత్వాలు మంచి నీటితో వ్యాపారం నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు సిహెచ్ బాబురావు ఉన్నారు. మధురానగర్, పసుపుతోటలో సీపీఎం అండతో ప్రజా పోరాటం, నీటి మీటర్లను అధికారులు తొలగించారు. నీటి మీటర్లపై చిత్తశుద్ధితో పోరాడుతున్న సీపీఎం, కమ్యూనిస్టులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. విజయవాడ మధురానగర్, పసుపు తోటలో బాబురావు నిరసన సీపీఎం నేతలు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ%ా%. 24 గంటల మంచినీటి సరఫరా పేరుతో, అమృత్ పథకం క్రింద 600 ఇళ్లకు నగరపాలక సంస్థ అధికారులు నీటి మీటర్లు బిగించారని పేర్కొన్నారు. కృష్ణా నదీ తీరాన విజయవాడలో నీటి మీటర్లు ఏర్పాటు చేశారు. బాబురావు నాయకత్వంలో సిపిఎం కార్యకర్తలు ఆనాడు ఇంటింటికి తిరిగి మీటర్ల ప్రమాదాన్ని ప్రజలకు తెలియజేశారు. సిపిఎం నాయకత్వంలో స్థానిక ప్రజలు, అసోసియేషన్లు నీటిమీటర్లకు వ్యతిరేకంగా అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రజా ఆందోళనతో దిగివచ్చి నీటి మీటర్లను తొలగించింది. అయితే మీటర్లను స్వాధీనం చేసుకోకుండా ఇళ్లలోనే ఉంచారని అన్నారు. ఎన్నికల అనంతరం మీట్లు పెట్టాలని కుట్రలు కోరారు. మీటర్లు ఏర్పాటు చేసే పట్టణ సంస్కరణల విషయంలో బిజెపి, తెలుగుదేశం, వైసీపీలది ఒకటే దారని నీటి ఏర్పాటు. మంచినీటితో వ్యాపారం చేయాలనే దుష్ట విధానాలకు వీరందరూ బాధ్యులేనని అన్నారు. గతంలో విజయవాడ నగరపాలక సంస్థలో తెలుగుదేశం హయాంలో నీటి చార్జీలు విపరీతంగా పెంచబడ్డాయి. ప్రతి సంవత్సరం ఏడు శాతం పెంచే విధంగా తీర్మానాలు చేశారు. దాని ఫలితంగా నెలకు 40, 80 రూ" ఉన్న మంచి నీటి చార్జీలు క్రమంగా 200-400 రూ" కి పెరిగింది. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంతో నీటి మీటర్లు పెరిగిపోతున్నాయి. క్రమంగా విజయవాడ నగరంలో మొదటి దశలో లక్షలకు మీటర్లు బిగించడానికి టెండర్లు పిలిచారని తెలిపారు. ప్రజా ఆందోళనతో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. కానీ భవిష్యత్తు ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. నీటి మీటర్లు ఏర్పాటు చేయాలనే బిజెపి, కేంద్ర ప్రభుత్వంతో జత కడుతున్న తెలుగుదేశం నీటి మీటర్లను అడ్డుకోలేదని చెప్పారు. నీటి మీటర్లను అడ్డుకోవాలంటే, చిత్తశుద్ధితో పోరాడే సీపీఎం, కమ్యూనిస్టులకు వేసి సెంట్రల్ నియోజకవర్గంలో ఓటు వేయాలని కోరారు. గతంలో పట్టణ సంస్కరణలకు వ్యతిరేకంగా చెత్త పన్ను, నీటి మీటర్లు, ఆస్తిపన్నులకు వ్యతిరేకంగా విధానపరంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు. పది సంవత్సరాల వామపక్షాల కాలంలో నగరపాలక సంస్థలో నీటి చార్జీలు పెరగకుండా, భారాలు వేయకుండా ప్రజారంజక పాలన సాగుతోంది. అందుకే కమ్యూనిస్టులకు ఒక అవకాశం ఇవ్వండి, సెంట్రల్ లో శాసనసభ్యుడిగా ఎన్నుకోవాలని. నీటితో వ్యాపారం చేసే బిజెపి, తెలుగుదేశం, వైసీపీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ పాదయాత్రలో సీపీఎం నేతలు బి.రమణారావు, పి.కృష్ణమూర్తి, సుప్రజ, ప్రవీణ్, మోతి, నాగరాజు, రామారావు కొనసాగుతున్నారు.

# కుటుంబపెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

న్యూఢిల్లీ,భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్ఎస్‌కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జిఎస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్షమే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్నాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది. కేవలం రాహుల్‌ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని



ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోడీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటం తో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడించారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తున్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తి మోదీ కుటుంబ సభ్యుడేనని, తనను ప్రజలంతా తమ కుటుంబసభ్యునిగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలపై అంతగా ప్రేమ ఉంటే వారి సమస్యలు వినాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకోవాలి. పరిష్కారం చూపాలి. వారసత్వ రాజకీయ పార్టీలకు మోదీ భయం పట్టుకున్నదని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించ లేరు. దేశాన్ని మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతానని, ఇది తన గ్యారెంటీ అని వెల్లడించారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా అవుతుందని అన్నారు. నిజంగా ఇంతగా అభివృద్ధి చెందితే ప్రజలు ఎందుకు అథఃపాతాళంలోకి తొక్కబడుతున్నారో మోడీ చెప్పాలి. ఎందుకు బతికి బట్టలేక పోతున్నారో చెప్పాలి. ఎందుకు తిండికి కూడా కష్టపడుతున్నారో చెప్పాలి. పెరుగుతున్న ధరలను ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పాలి. పెరుగుతున్న ఔషధ ధరలను ఎవరు నియంత్రిస్తారో చెప్పాలి. ఇవన్నీ చెప్పి, ప్రధానిగా చర్యలు తీసుకుని ఉంటే మోడీ తప్పకుండా ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుడు అవుతారు.

# పొత్తు ఫలించేనా..?

హైదరాబాద్, తెలంగాణ రాజకీయాల్లో కొత్త పొత్తు పొడిచింది. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మధ్య జరిగిన భేటీలో ఈ విషయం ఖరారైంది. తమ పార్టీ అధినేత్రి మాయావతితో మాట్లాడిన తర్వాత సీట్ల పంపకాలపై మరింత స్పష్టత వస్తుందని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. తమ పొత్తును తెలంగాణ ప్రజలు స్వాగతిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలతో దేశంలోని వ్యవస్థలకు ముప్పు ఏర్పడిందని, వాటిని నిరోధించేందుకే బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు అవసరమైందని ఆయన వివరించారు.అటు కేసీఆర్ దీనిపై మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. అవసరమైతే ఆయనను జనరల్ సీటు నుంచి కూడా బరిలో దించుతామని సంకేతాలిచ్చారు. నాగర్ కర్నూల్ లోక్‌సభ సీటు పరిధిలోని ఆలంపూర్ ప్రవీణ్ స్వస్థలం. దీంతో ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీకి దిగుతారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల అక్కడ సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, కమల తీర్థం పుచ్చుకోగా, ఆయన కుమారుడు భరత్‌కు బీజేపీ సీటిచ్చింది. దీంతో ప్రవీణ్ అక్కడి నుంచే బరిలో దిగొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.తాజా తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 39.4% ఓట్లు, బీఆర్ఎస్‌కి 37.35% ఓట్లు, బీజేపీకి 13.9% ఓట్లు, ఎంఐఎంకి 2.22% ఓట్లు రాగా బీఎస్పీకి 1.37% ఓట్లు వచ్చాయి. విపక్షానికి పరిమితమైన నాటి నుంచి గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు భారీగా పెరిగాయి. కేవలం 3 నెలలు పూర్తి కాకముందే.. నేతలంతా కారు దిగి పోవటంతో లోక్‌సభ ఎన్నికల నాటికి తెలంగాణలో కాంగ్రెస్ - బీజేపీల మధ్యే పోరు అన్నట్లుగా పరిస్థితి తలెత్తే వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితిని నివారించటానికి కేసీఆర్ ఒక మెట్టు దిగి బీఎస్పీతో చేయి కలిపారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ

# టీడీపీకి బీసీలు ఎప్పడో దూరమయ్యారు: కొడాలి నాని

గుడివాడ,టిడిపికి బీసీలు ఎప్పుడో దూరమైపోయారన్నారు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని. చంద్రబాబు సామాజిక వర్గం, ఆయన కోటరీకే టిడిపిలో ప్రాధాన్యత ఉంటుందని విమర్శించారు. అన్ని విభాగాల్లో బీసీలకు 50శాతం పదవులు ఇస్తున్న ఘనత సీఎం జగన్‌దేనన్నారు. చంద్రబాబు సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దానికి నిదర్శనం గుడివాడే అన్నారు. పార్టీ కోసం పని చేసే వారిని కాకుండా 150 కోట్లకు గుడివాడ సీటును ఎన్నారైకు అమ్ముకున్నారని ఆరోపించారు. అమెరికా ఎన్ఆర్ఐకు గుడివాడ ప్రజలు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ఎంపీ పదవి కోసమే పురందేశ్వరి ఆరాట పడుతున్నారని కామెంట్ చేశారు. జగన్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తుందని పురుందేశ్వరి బాధపడుతున్నారని అన్నారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారంగానే ఏపీ ప్రభుత్వం అప్పులు చేస్తుందని స్పష్టం చేశారు. పరిమితికి మించి చేసినట్లయితే ఢిల్లీలో ఫిర్యాదు చేయొచ్చు కదా అనిప్రశ్నించారు. ఎంపీ అవ్వడానికి బిజెపిని టీడీపీకి తాకట్టు పెట్టడానికి పురిందేశ్వరి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

# ఇప్పుడెందుకు కేటీఆర్?

హైదరాబాద్, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ పార్టీ మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు దారి తీసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్.. ప్రధాని ఆదిలాబాద్ పర్యటనలో పాల్గొన్న సంగతి తెలిసిందే. కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ కూడా కాంగ్రెస్ పార్టీకి మరో హిమంత బిశ్వ శర్మ అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌లో ప్రధాని ఒకటేనని.. రేవంత్ పర్యటనలో పాలుపంచుకోవడమే ఇందుకు నిదర్శమన్నారు. అయితే కేటీఆర్ ఒక అధ్యయనం మరిచిపోయారు. 2014లో తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్‌ని బీజేపీ ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలు నెరిపారు. ఒక దశలో బీజేపీ తరఫున ఎన్డీయే ప్రభుత్వంలో చేరడానికి కూడా ప్రయత్నాలు చేశారు. సాక్షాత్తూ అసెంబ్లీ సాక్షిగా ప్రధాని మోడీపై కేసీఆర్ అప్పట్లో ప్రశంసల వర్షం కురిపించారు. గుజరాత్ ను అన్ని ప్రధాని అభివృద్ధి చేసినందుకే మోడీ కాగలిగారని కొనియాడారు. మోడీ ఎక్కడకు వెళ్లినా గుజరాత్ మోడల్ పైనే అంతా మాట్లాడుకునేలా ప్రశంసించారు. ఈ ఒక్క సందర్భంలోనే కాదు చాలాసార్లు ప్రధాని మోడీపై కేసీఆర్ పొగడ్తల వర్షం కురిపించారు. అయితే ప్రధాని మోదీతో కేసీఆర్ కు ఎక్కడ చెడిందో స్వయంగా ప్రధానే చెప్పారు. కేటీఆర్‌కు ముఖ్యమంత్రిగా బాధ్యతలు అప్పగిస్తాను.. మీరు సహకరించాలని కేసీఆర్‌ని కోరారని ప్రధాని మోడీ బాంబుపేల్చిన సంగతి తెలిసిందే. అలాగే తాను ఎన్డీయే కూటమిలో చేరతానని కూడా కేసీఆర్ చెప్పారని ప్రధాని మోడీ గతంలో చెప్పారు. అయితే తనకు ఒప్పుకో సహాయం. ప్రజాస్వామ్యం రాచరికం కాదని కేసీఆర్‌కు తెలిపానని మోడీ వివరించారు. తన కొడుక్కి ముఖ్యమంత్రి పదవిని అప్పగించడానికి సహకరించలేదు కాబట్టే అప్పటి నుంచి కేసీఆర్ తనపై కత్తిగట్టారని స్వయంగా ప్రధాని మోదీనే. మొదట్లో ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు కేసీఆర్ కూడా ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఎప్పుడయితే తన కుమారుడికి అధికార బదిలీ చేస్తానని అడగడం.. అందుకు మోడీ ఒప్పుకో కేసీఆర్‌లోని అహం నిద్రలేచిందనే విమర్శలు వస్తున్నాయి.ఇక అక్కడ నుంచి బీజేపీ ప్రభుత్వాన్ని పడదోయగలిగేది తానేనని.. మోడీకి తానే దీటైన అభ్యర్థినంటూ కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ పేరుతో ప్రత్యేక హెలికాప్టర్లు వేసుకుని తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. వివిధ పార్టీల కీలక నేతలంతా కేసీఆర్ ను లైట్ తీసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఓటమితో థర్డ్ ఫ్రంట్ ముచ్చట కూడా గాలికి కొట్టుకుపోయింది. అటు ఇండియా కానీ, ఇటు ఎన్డీయే కూటమి కానీ ఆయనను దగ్గరకు తీయలేదు. ఇప్పుడు తన కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం నుంచి బయటపడేందుకు బీజేపీకి కేసీఆర్ దగ్గరవుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల దగ్గర నుంచి అన్ని విధాల ఆ పార్టీకి దగ్గరవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు మాత్రం వింద గింజ తన కింద ఎరగదన్నట్టు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రధాని పర్యటనలో పాల్గొంటే దానిపై కేటీఆర్, నానా రచ్చ చేస్తుండటంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ ధ్వజమెత్తారు. మీడియాతో తాజాగా చిట్ చాట్‌లో మాట్లాడిన ఆయన మోదీని పెద్దన్న అని సంబోదిస్తే తప్పేంటని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రయోజనాలకు ఆయన సహకరించాల్సి ఉందని.. ఆయన దేశ ప్రధాని అని.. అందుకే తాను పెద్దన్న అని సంబోధించానని రేవంత్ స్పష్టం చేశారు. తాను కేసీఆర్ లా గదిలో చెప్పలేదని.. బహిరంగంగా రాష్ట్ర ప్రయోజనాలపైనే అంతా మైక్‌లోనే ప్రధానికి వివరించానన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ల మధ్య సీక్రెట్ ఫిక్సింగ్ ఉందని రేవంత్ హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ మెదక్, బీఆర్ఎస్ చేవెళ్ల స్థానాలకు అభ్యర్థులను ప్రకటించకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందంతో సీట్లు కనిపిస్తున్నాయని. ఇప్పుడు ఈ రెండు పార్టీలతో బీఎస్పీ కూడా కలిసిందని.. ప్రవీణ్ కుమార్ ముసుగు తొలగిపోయిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు లోపాయికారీ ఒప్పందాలతో వస్తున్నాయని. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత లేదని.. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని.. అసెంబ్లీకి రానోడు ప్రతిపక్ష నేత ఎలా అవుతాడని రేవంత్ రెడ్డి నిలదీశారు. ఐదు నెలల్లో తనను పదవి నుంచి దించుతానంటున్నారని. తనను దించాలంటే కేసీఆర్ మోదీతో కలవాలన్నారు. తాను మోదీని పెద్దన్న అన్నందుకు రచ్చ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాను అగ్రరాజ్యం అంటారని.. అదే ఆయన కాబట్టి పెద్దన్న అన్నానని చెప్పారు. మోదీతో తాను అభివృద్ధిపై చర్చించానన్నారు. కేసీఆర్‌ల గదిలోకి వెళ్లి చెవిలో చెప్పలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధి, ప్రయోజనాల కోసం ప్రధానిని కలిస్తే తప్పేంటని నిలదీశారు. తెలంగాణలో మోడీ, అమిత్ షా పెట్టుబడులు పెట్టినా ఆహ్వానిస్తామన్నారు. తెలంగాణ సంపదను శ్రీమంతులకు ఎట్టి పరిస్థితుల్లో పంచబోమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ట్యాక్స్ పేయర్స్ కు రైతుబంధు ఎందుకు..? అని ప్రశ్నించారు. వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గజ్వేల్, జన్ వాడ ఫాం హౌస్ రైతులకు రైతుబంధు ఇవ్వాలా? అని ప్రశ్నించారు. అన్ని ప్రైవేటు యూనివర్సిటీలపై విచారణ జరుపుతామన్నారు. కేసీఆర్, లక్ష్మణ్ ఒకేలా మాట్లాడటానికి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం పడిపోతుందని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. కాళేశ్వరంను ముంచిందే కేసీఆర్, హరీశ్ అని రేవంత్ ధ్వజమెత్తారు. మళ్లీ వాళ్ల సలహాలు ఎలా తీసుకోమంటారని నిలదీశారు. ఎవరైనా దొంగల సలహా తీసుకుంటారా? అని ప్రశ్నించారు. నిపుణుల రిపోర్ట్ ప్రకారం కాళేశ్వరంపై ముందుకెళతామన్నారు. కేసీఆర్ ను ప్రజలు ఓడించి రాజకీయంగా శిక్ష వేశారని రేవంత్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ను బండకేసి కొట్టి బొంద పెట్టింది. కేసీఆర్ వందేళ్ల విధ్వంసం చేస్తే తాము వంద రోజుల్లో చక్కదిద్దామన్నారు. వచ్చే ఎన్నికలకు తమ 100 రోజుల పనితీరే కొలబద్దని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబం నుంచి ఎవరూ పోటీ చేయరని రేవంత్ స్పష్టం చేశారు. కాళేశ్వరంపై 4 వారాల్లో నివేదిక ఇస్తే.. ఎన్నికల లోపే చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

నంద్యాల/హైదరాబాద్, ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. కారులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఓ ఫ్యామిలీ తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరించింది. ఆళ్లగడ్డ మండలానికి చేరుకునే సరికి మరి డ్రైవర్‌కు నిద్ర మత్తు ఆవహించిందో లేదంటే అతి వేగం కారణంగానో ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఇక మృతులంతా హైదరాబాద్‌లోని అల్వాల్‌లోని వెస్ట్ వెంకటాపురానికి చెందిన రవికుమార్, లక్ష్మీ, సాయికిరణ్, ఉదయ్ కిరణ్, కావ్య శ్రీగా గుర్తించారు. వీరిలో బాలకిరణ్, కావ్యలకు ఫిబ్రవరి 29న తెనాలిలోపెళ్లైంది. ఈ నెల 3న షామీర్‌పేటలో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. లక్ష్మీ, రవికుమార్ వచ్చేసి.. బాలకిరణ్ తల్లిదండ్రులు. రిసెప్షన్ వేడుకలు ముగిసిన వెంటనే స్విఫ్ట్ కారులో తిరుమల దైవదర్శనానికి వెళ్లినట్లుగా తెలుస్తోంది. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి నిద్రమత్తు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు మరో ముగ్గురు చెందారు. సికింద్రాబాద్లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో రవీందర్ తోపాటు ఆతడి భార్య లక్ష్మీ, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్ కిరణ్ ఉన్నారు. వీరిలోనే ఒకరు కార్ డ్రైవ్ చేస్తున్నట్టు పోలీసులు చెబుతున్నారు. తెల్లవారుజాము కావడంతో నిద్ర మత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గత నెల 29న బాలకిరణకు కావ్య తో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈ నెల మూడో తేదీన శామీర్పేటలో ఘనంగా రిసెప్షన్ కూడా పూర్తి చేశారు. నాల్గో తేదీన నూతన దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదంలో మృతి చెందడంతో వీరు వివరాలను తెలుసుకోవడానికి పోలీసులకు కొంత సమయం పట్టింది. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు, ఐడి కార్డు వివరాలను బట్టి వీరిని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నిండు నూరేళ్లు కలిసి మెలగాల్సిన నూతన జంట.. పెళ్లి జరిగిన పది రోజులు కూడా కలిసి జీవించలేకపోయారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దక్షిణాది రాష్ట్రాల తీర్పే కీలకం!

న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాదికి ఇప్పటి వరకూ పెద్దగా ప్రాధాన్యత ఉన్నట్లు కనిపించదు. ఎప్పుడో ఎన్టీఆర్ హయాంలో తెలుగుదేశం పార్టీ లోక్ సభలో అత్యధిక స్థానాలు ఉన్న పార్టీగా అవతరించి దాదాపుగా విపక్ష పాత్ర పోషించింది. అయితే అప్పుడు ఉన్నది ఉమ్మడి రాష్ట్రం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 42 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. ఇప్పుడు రాష్ట్ర విభజన తరువాత అవి రెండు రాష్ట్రాల మధ్య విడిపోయాయి. తెలంగాణలో 17, ఏపీలో పాతిక అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. దీంతో తెలుగు రాష్ట్రాలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యత తగ్గింది. ఇక దక్షిణాది విషయానికి వస్తే ఇక్కడ చాలా వరకూ ప్రాంతీయ పార్టీల హవా ఉండటంతో సార్వత్రిక ఎన్నికలలో పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయింది. కానీ ఈ సారి అలా కాదు... ఉత్తరాదిన కాంగ్రెస్ బలహీన పడటం, అదే సమయంలో దక్షిణాదిన పుంజుకుంటూ వస్తున్న సంకేతాలు స్పష్టంగా గోచరిస్తున్న నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలపైనే అందరి దృష్టీ కేంద్రీకృతమై ఉంది.కాంగ్రెస్ ముక్త భారత్ అంటున్న బీజేపీకి ఇప్పుడు దక్షిణాదిలో కాంగ్రెస్ సాధిస్తున్న పట్టును దెబ్బతీయడం ప్రధాన టార్గెట్ గా మారింది. అదే సమయంలో దక్షిణాదిలో పార్టీ బలహీనతను దక్షిణాదిలో అత్యధిక స్థానాలలో విజయం సాధించడం ద్వారా భర్తీ చేసుకుని కేంద్రంలో అధికారం హస్తగతం చేసుకోవడానికి భాగస్వామ్య పక్షాలను ఆకర్షించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. దీంతో సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలలో ఏ పార్టీకి ఎక్కువ ఆదరణ ఉంటుందన్నదానిపైనే కేంద్రంలో కొలువుదీరబోయే కొత్త ప్రభుత్వం ఏదన్నది తేలే అవకాశాలున్నాయని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అందుకే తనకు పట్టు దక్షిణాదిపై సహజంగానే కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారిస్తే.. కాంగ్రెస్ ముక్త భారత్ ను సాకారం చేయలేకపోయినా.. దక్షిణాదిలో ఆ పార్టీ మరింత బలోపేతం కాకుండా చూడటమే లక్ష్యంగా బీజేపీ కూడా ఈ సారి దక్షిణాది రాష్ట్రాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. వాస్తవానికి దక్షిణాదిలో బీజేపీకి కర్నాటకను మినహాయిస్తే చెప్పుకోదగ్గ స్టేక్ లేదు. కేరళ, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలలో ఆ పార్టీ ఉనికి, ఓటు కూడా నామమాత్రమే. ఇటీవల కాలంలో తెలంగాణలో ఏదో మేరకు బలపడినట్లు కనిపిస్తున్నా.. అధికారంలోకి వచ్చేంత బలం కానీ ఓటు కానీ ఆ పార్టీకి లేదు. ఆయా రాష్ట్రాలలో పొత్తుల ద్వారా ఏవో కొన్ని స్థానాలకు పరిమితమౌతూ వచ్చింది. అటువంటి బీజేపీ ఇప్పుడు తెలంగాణలో ఒంటరి పోరు ద్వారా చెప్పుకోదగ్గ లోక్ సభ స్థానాలను గెలుచుకోగలమన్న ధీమాతో ఉంది. తమిళనాడులో కూడా జయలలిత మరణం తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదగాలన్న ప్రయత్నాలు చేస్తున్నది. ఆ రాష్ట్రంలో బీజేపీ ఈ సారి దూకుడుతో అక్కడ కొద్ది మేరకు బలపడినట్లు కనిపిస్తున్నా, సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ పెర్ఫార్మెన్స్ ను చూసిన తరువాతే అక్కడ కమల వికాసం ఎలా ఉందో చెప్పగలం.ఇక ఏపీలో బీజేపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. సొంతంగా బలోపేతం అవ్వడం సంగతి అటుంచి పొత్తు కుదుర్చుకున్నా భాగస్వామ్య పార్టీల నుంచి ఓటు (ట్రాన్స్ ఫర్ అవ్వడం అనుమానమేనని పరిస్థితిలో ఆ పార్టీ ఉంది. ఇక కేరళలో ఇప్పటికీ వామపక్ష ఆధిపత్యమే కొనసాగుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీకి చెప్పుకోదగ్గ బలం ఉన్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కర్నాటక మాత్రమే. ఆ రాష్ట్రంలో గత సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ సార్వత్రిక ఎన్నికలలో డబుల్ డిజిట్ స్థానాలు దక్కించుకోగలనన్న విశ్వాసంతో ఉంది. కాంగ్రెస్ కు దక్షిణాదిలో పెరుగుతున్న పట్టుకు చెక్ పెట్టడమే లక్ష్యంగా బీజేపీ ప్రత్యేక దృష్టి సారించడంతో ఈసారి సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలకు ఇంపార్టెన్స్ పెరిగింది. అందరి దృష్టీ ఈ రాష్ట్రాలపైనే ఉన్నది. ప్రతి రాష్ట్రం నుంచీ లోక్ సభలో కనీస ప్రాతినిధ్యం అన్న లక్ష్యం తో బీజేపీ పావులు కదుపుతోంది. మరి దక్షిణాది ఓటర్లు ఏం తీర్పు ఇవ్వనున్నారన్నది వేచి చూడాల్సిందే.

# యుద్ధాలను ఆపి మానవాళిని కాపాడండి



ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి రెండు సంవత్సరాలు గడిచి మూడో సంవత్సరంలో అడుగుపెట్టింది. యుద్ధంలో అమెరికాను మొత్తంగా నిలబెట్టగల సామర్థ్యం ఉన్న రష్యా ఉక్రెయిన్ లాంటి దేశాన్ని జయించడంలో ఇంతకాలం పట్టడంపై ప్రపంచ దేశాలు విస్తుపోతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధ ప్రకటన చేసినప్పుడు ఉక్రెయిన్ కథ రెండు, మూడు రోజుల్లో ముగిసిపోతుంది, మహా అయితే వారం రోజులు పడుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఉక్రెయిన్ సైనికుల దేశభక్తి, శక్తిసామర్థ్యాలు, ప్రజల మద్దత్తు, జెలెన్‌స్కీ నాయకత్వ పటిమ ఇంత కాలం రష్యా లాంటి అతిపెద్ద దేశాన్ని నిలబెట్టడమే కాక రష్యా వెన్నులో వణుకు పుట్టించింది. నిజానికి జెలెనెస్కీ కోరిన మొత్తం ఆయుధాలు సకాలంలో నాటో కూటమి అందించిన రష్యాను పూర్తిగా యుద్ధంలో నిర్వీర్యం చేసి రష్యాకు చుక్కలు చూపించేది.కానీ ఉక్రెయిన్ ను నాతో కూటమిలో చేర్చుకుంటామని మాట ఇచ్చి ప్రలోభానికి అమెరికా గురిచేసింది. దానికి రష్యా ఆగ్రహించింది. ఉక్రెయిన్ తన దేశంలో అంతర్భాగం అంది. దానికి ఉక్రెయిన్ నేత తిరస్కరించాడు. దానితో రష్యా యుద్ధానికి దిగింది. అమెరికా ఉకెయిన్‌ను యుద్ధానికి ఎగదోసింది, అండగా ఉంటామని మాటఇచ్చింది. కానీ తీరా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధానికి దిగాక ఉక్రెయిన్ బలం సరిపోలేదు. గత రెండేళ్ళుగా యుద్ధం కొనసాగింది. సకాలంలో అధునాతన ఆయుధాలు సరఫరా చేయడంలో అమెరికా, ఇతర నాటో దేశాలు వెనుకంజ వేశాయి. ఇప్పటికే ఉక్రెయిన్ సైనికులు 31 వేల మంది యుద్ధ రంగంలో నేలకొరిగారు. అయినా, ఉక్రెయిన్ ధైర్యం కోల్పోలేదు. ఉక్రెయిన్ యుద్ధ సహాయం కోసం అమెరికా ఎంతో ప్రయిత్నించింది.కానీ, ఇంకా 60 బిలియన్ డాలర్ల ఆయుధ సహాయం అమెరికా చట్టసభలో ఆమోదం పొందకుండా నిలిచిపోవడంతో ఉక్రెయిన్ సైన్యం డీలాపడింది. ఈ యుద్ధానికి నాతో కూటమి సహకారం ఆపనంత వరకు యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది అని రష్యా ప్రకటించింది. అవసరమైతే అణుబాంబులు కురిపించడానికి సిద్ధమని, దానితో ప్రపంచ సంస్కృతీ, నాగరికత తుడిచిపెట్టుకుపోతుందని ఘాటుగా పుతిన్ హెచ్చరిక చేశాడు. ఈ ప్రకటనతో నాతో కూటమి దేశాలు కలవరపడ్డాయి. ముఖ్యంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ భయంతో కంపించిపోతున్నాయి. అయితే నాటో కూటమిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఉక్రెయిన్‌కు సైనిక సహకారం, ఆయుధ సహాయం పెంచుతాం అన్న ప్రకటన ఉక్రెయిన్‌కు ధైర్యాన్ని ఇచ్చింది. నాటో కూడా పుతిన్ హెచ్చరికలను కూటమిగా పరిగణిస్తోంది.కానీ ఈ సహాయం ఆలస్యం అవుతూ ఉండటంతో ఉక్రెయిన్ సైనిక సామర్థ్యం తగ్గిపోతుంది. రష్యా సైన్యం ముందుకు దూసుకు వస్తోంది. కీలకమైన అనేక ప్రాంతాలకు చేరుకోవడం రష్యా తన ఆధీనంలోకి తెచ్చుడంతో ఉక్రెయిన్ ప్రజలు భయంతో బిక్కచచ్చి బతుకుతున్నారు.ఈ క్రమం లో పుతిన్ చేసిన హెచ్చరికలు ప్రపంచ దేశాలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నా యి. దీనికి ప్రధాన కారణం ఇటీవల భారీ భవనాలతో ఉత్తర కొరియా నుంచి అత్యాధునిక ఆయుధాలు రష్యాకు చేరుతున్నాయని దక్షిణ కొరియా ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల పుతిన్ రష్యా సైనిక ప్రముఖుల సమక్షంలో తొలి వార్షిక ప్రసంగం రెండుపైగా కొనసాగుతోంది.తన ప్రసంగంలో నాతో కూటమి ప్రకటనలో అంశాలను లోతుగా చర్చించారు. పైగా ఈ నెలలోనే మూడు రోజుల పాటు జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు బ్యాంకును రక్షించుకునేందుకు సైతం నిప్పులు కురిపిస్తే ఈ ప్రసంగాన్ని పుతిన్ చేసి ఉండవచ్చు. ఇప్పటికే రాజ్యాంగ సవరణలు ద్వారా సుదీర్ఘ కాలం ఆయన అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే 2036 వరకు అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం ఉంది. జోసెఫ్ స్టాలిన్ తర్వాత అత్యధిక కాలం పరిపాలించిన నేతల్లో పుతిన్ చేరాడు.ఇప్పటికే ఒకవైపు ఉక్రెయిన్ –రష్య యుద్ధం, మరో వైపు ఇజ్రాయెల్ –గాజా (పాలస్తీనా) యుద్ధాలు ప్రపంచానికి తీరని నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయి.గాజాలో అమాయక ప్రజలు ఆకలికి, దాహానికి, మందులకి, కనీస అవసరాలకు అలమటిస్తున్నారు.యుఎన్ఓ అందించే ఆహారం కోసం గుమికూడిన ప్రజలపై ఇజ్రాయెల్ బాంబు దాడులను అందించింది. పిల్లలూ, మహిళలు, వృద్ధులు అనేక మంది చనిపోయారు. ఇంత మందిని చంపినా ఇజ్రాయెల్, రష్యాకు రక్తదాహం తీరడం లేదు. ఐక్యరాజ్యసమితి, భద్రతా సమితి చేష్టలుడిగి చూస్తున్నాయి. ప్రపంచ దేశాలు సైతం మానవత్వాన్ని మరచి కేవలం శాంతి ప్రవచనం, ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి.ఈ రోజుల్లో యుద్ధాలు కేవలం రెండు దేశాలకే పరిమితం కావు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. మొత్తం మానవాళిపై ఆ ప్రభావం పడుతుంది. అణుఆయుధాల కాలంలో గెలుపోటములు ఇరు ప్రాంతాలకే పరిమితం కావు. మొత్తం మానవాళిపై ఆ ప్రభావం పడుతుంది. ఇంతకాలం మానవుడు ప్రకృతితో పోరాడి సాధించిన ప్రగతి, నాగరికత, సంస్కృతులు మొత్తం అణుబాంబులతో లిప్తకాలంలో తుడిచిపెట్టుకుపోతుంది. ఐక్యరాజ్య సమితిని బలోపేతం చేయడంలోనే మానవ రక్షణ, ప్రగతి, పర్యవరణ పరిరక్షణ దాగి ఉంది. అందుకు అన్ని దేశాలు స్వార్ధంవీడి ఉమ్మడిగా కృషి చేయాలి.

## రేవంత్ మర్యాదను తుంగలో తొక్కిన మోడీ

హైదరాబాద్, ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తే స్వాగతం పలికి సీఎం రేవంత్ రెడ్డి మంచి సాంప్రదాయాన్ని పాటించారని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కోసమే ప్రధానిని సీఎం కలిశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మర్యాదను ప్రధాని మోదీ నిలబెట్టుకోలేదన్నారు. ప్రధాని మోదీ తన స్థాయి దిగజార్చుకొని మాట్లాడారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అని ప్రధాని వ్యాఖ్యానించడం సరైనది కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాపాలపైన రేవంత్ రెడ్డి గతంలో కేంద్రానికి ఎన్నో ఫిర్యాదులు చేశారని గుర్తుచేశారు. భూఆక్రమణలు, ప్రాజెక్టుల్లో అక్రమాలు,అవినీతిపైన చేసిన ఫిర్యాదులను కేంద్రం చెత్త బుట్టలో వేసిందన్నారు. పార్లమెంటులో బీజేపీకి బీఆర్ఎస్ అనేక సార్లు మద్దతు పలికిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలని మండిపడ్డారు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని విమర్శించిన ప్రధాని ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంపైన విజిలెన్స్ విచారణ జరిపిస్తుంది తమ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. కేసీఆర్‌ను కాపాడుతుంది బీజేపీ ప్రభుత్వమే అని ఆరోపించారు. లిక్కర్ స్కాంలో కవితను ఎందుకు అరెస్ట్ చేయలేదని, ఆమెను కాపాడుతున్నది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్‌ను జైలుకు పంపినప్పుడే బీజేపీని తెలంగాణ ప్రజలు నమ్ముతారన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేశారని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కూడా దొరకడం లేదన్నారు.

# విశాఖ ఉక్కును పట్టించుకోని జగన్

విశాఖపట్టణం,విశాఖను రాజధాని చేస్తానని, ఇక్కడి నుంచే పాలన సాగిస్తానని, ఇక్కడే మకాం వేస్తానని సిఎం జగన్ చేసిన ప్రకటన ద్వారా ఇప్పటికిప్పుడు ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఎందుకంటే ఐదేళ్లుగా రాజధాని లేకుండా చేసిన నేతగా జగన్ చరిత్ర కెక్కారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ గత కొంతకాలంగా చేస్తున్న ప్రజాందోళనను పట్టించుకోలేదు. ఈ సమస్యనే పట్టించుకోని జగన్ విశాఖను రాజధాని చేస్తానని చెప్పి ప్రజలను బుకాయించలేరు. విశాఖ సదస్సులో సిఎం జగన్ ఎక్కడా విశాఖ ఉక్కు గురించి ప్రస్తావించలేదు. గంగవరం పోర్టు, విశాఖ ఉక్కు విశాఖకు తలమానికంగా ఉండగా వాటిని ప్రైవేట్ రంగం ఎగురేసుకుపోతున్నాయి. కాంగ్రెస్ పాలకులు అనుసరించిన ప్రైవేటీకరణ విధానాలను మరింత వేగాంగా,నిస్సిగ్గుగా అమలు చేయడం ద్వారా బిజెపి తన ముసుగును తీసేసింది. బిజెపి ప్రజల కోసం పనిచేసే పార్టీ అన్న ముద్రను దూరం చేసుకుంది. పక్కా కార్పోరేట్ వ్యక్తుల కాళ్ల దగ్గర సాగిలపడిన పార్టీగా మార్చివేయడంలో మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. దానికి జగన్ మద్దుతుగా నిలిచారు. ఆదానీ అన్నీ ఎగరేసుకుపోతున్నా పట్టింపు లేకుండా చూస్తున్నారు. బంగారు పళ్లెంలో ఆయనకు అప్పగించేస్తున్నారు.ఎపిలో జరుగుతున్న ఉక్కు పరిరక్షణ ఉద్యమం అటు జగన్, ఇటు బిజెపి నేతలకు కనువిప్పు కావాలి. ప్రజల్లో ఉన్న ఆందోళనలను పట్టించుకోకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తించడం లేదు. విశాఖ నుంచే ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి నాంది కానుంది. గతంలో ప్రైవేటీకరణతో ఏం సాధించారో ప్రభుత్వాలు లెక్కలు చెప్పాలి. గతంలో అనేక సంస్థలను ప్రైవేటీకరిస్తే వచ్చిన లాభాలు...ఎంతమేరకు ఉపయోగ పడ్డాయి..ఎంతమందికి అదనంగా ఉపాధి కల్పించారు..జాతీయ ప్రయోజనాలకు ఏమేర లాభం కలిగిందో కేంద్రం ప్రజలకు వివరణ ఇచ్చుకోవాలి. వ్యాపారం సర్కారు పనికాదని ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన నిజంగా పలాయనవాదంలా ఉంది. ప్రైవేటీకరణతోనే పురోభివృద్ధి అనుకుంటే అందులో ప్రజల పాత్ర ఎంతో తేలాలి. ప్రభుత్వం నిర్వహణలో ప్రభుత్వరంగ సంస్థలు ఉన్నప్పుడే సామాన్యులకు లబ్ది చేకూరుతుంది. వారికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కుతాయి. ప్రైవేటీకరణ చేస్తూ పోతే ఈ వర్గాలు మరింతగా అథఃపాతాళానికి తొక్కబడతారు. ప్రైవేటీకరణ మంత్రం పఠిస్తున్న ప్రధాని మోడీ ఇది తమ విధానమని పార్లమెంట్ ఎన్నికల్లో స్పష్టంగా ప్రకటించాలి. ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న సంస్థలను అధికారం ఉందికదా అని ఇష్టం వచ్చినట్లుగా తెగనమ్మడం సరికాదు. ఇది ఓ రకంగా పాలనా వైఫల్యంగా చూడాలి. విశాఖ ఉక్కు తమ స్వంత సొత్తు అయినట్టు తెగనమ్మేసే ముందు స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. ఉద్యోగుల అభిప్రాయాలు తీసుకోవాలి. నిజానికి విశాఖ ఉక్కు ప్రజల ఉద్యమంతో ఏర్పడ్డది. ఇప్పుడు అదే ప్రజలు దానిని రక్షించుకునేందుకు వీధుల్లో పడ్డారు. ప్రజల ఆందోళనలు పరిగణనలోకి తీసుకోకుంటా పాలకులకు ప్రజలు గుణపాఠం చెబుతారని గుర్తుంచు కోవాలి. గతంలో కాంగ్రెస్ వెనకన ఉండి చక్రం తిప్పిన కార్పోరేట్ శక్తులు ఇప్పుడూ తమ పనులను నెరవేర్చుకుంటున్నారు. విశాఖ ఉక్కు కోసం కేంద్రం పెట్టిన పెట్టుబడి రూ.5000 కోట్లు మాత్రమే. దానికి ప్రతిగా పన్నులని, డివిడెండ్లని



రకరకాలుగా విశాఖ ఉక్కు నుండి ప్రభుత్వం రూ.46,000 కోట్లకు పైగా తిరిగి తీసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇకపోతే విశాఖ ఉక్కు కోసం భూములిచ్చిన ప్రజలకు ఆనాడు ఎకరానికి ఇచ్చినది రూ.20,000 మాత్రమే. ఈ రోజు స్టీలు ప్లాంటు భూముల విలువ రూ. లక్ష కోట్లకు పైగా ఉంటుందని మార్కెట్ అంచనా. మరి రూ.5000 కోట్లు పెట్టుబడి పెట్టిన ప్రభుత్వానికి రూ.46,000 కోట్లు దక్కితే, 22,000 ఎకరాల భూములిచ్చిన ప్రజానీకానికి ఎంత దక్కాలి? వారికి విశాఖ ఉక్కులో ఉన్న హక్కుతో పోల్చితే కేంద్ర ప్రభుత్వానికి ఉన్న హక్కు ఎంత? అన్నది ఆలోచన చేయాలి. అలా చేస్తే విశాఖ ఉక్కు కోసం మోడీ ప్రభుత్వం చేసినదేమిటన్నది ఇక్కడ ముఖ్యం. బిజెపి అధికారం లోకి వచ్చాక విశాఖ ఉక్కులో ఏమైనా పెట్టుబడి పెట్టిందా? అన్నది తేల్చాలి. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించమని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకుండా దానిని అమ్మకానికి పెట్టడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందని అర్థం అవుతోంది. కార్పొరేట్లకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ.. అమూల్యమైన గనులను కట్టబెట్టడానికి మాత్రమే తోడ్పడే మైనింగ్ విధానాన్ని తెచ్చారు. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించడానికి ముందుకు రకాపోవడంలోనే ఈ కుట్ర దాగి ఉంది. పోస్కోకు విశాఖ ఉక్కును కట్టబెట్టడం వెనక ఉన్న వ్యాపార లావాదేవీలు బయటకు రావాలి. విశాఖ ఉక్కును ఏదోవిధంగా కబళించే ఆలోచనలే తప్ప పరిరక్షించి బలోపేతం చేసే ప్రణాళికలపై బిజెపి ఎప్పుడూ దృష్టి పెట్టలేదని గుర్తుంచుకోవాలి. విశాఖ ఉక్కు కోసం అమరులైన 32 మంది త్యాగమూర్తులది ఈ విశాఖ ఉక్కు. వారికి అసలు విలువ కట్టగలిగే దమ్ము ఉందా? వేల ఎకరాల భూములను, తమ కుటుంబాలు తరతరాలుగా బతుకుతున్న ఆ భూములను విశాఖ ఉక్కు కోసం అప్పజెప్పిన వేలాది నిర్వాసితులది ఈ విశాఖ ఉక్కు. ఆ కుటుంబాల త్యాగం ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే హక్కు ఎవరు ఇచ్చారు. తమ రెక్కల కష్టంతో విశాఖ ఉక్కును ఉక్కు కార్మికులు. నడిపిస్తున్నారు. ఆసియా ఖండంలోనే విశిష్టమైన ప్లాంట్‌గా పేరు తెచ్చిపెట్టారు. ఆ ప్లాంట్ నడుపుతూ, ప్రమాదకరమైన జోన్‌లలో సైతం ప్రాణాలకు తెగించి శ్రమించారు. అనేకులు ప్రాణాలను కోల్పోయారు. వీటి త్యాగాలను ఎలా వెలకడతారు. విశాఖ ఉక్కు కోసం చిలుమంత సాయం చేయని బిజెపి ప్రభుత్వానికి అమ్మేసే హక్కు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు ఇచ్చారన్న ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబుల భేటీ

అమరావతి,టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కల్యాణ్ ల మధ్య భేటీ ముగిసింది. వీరిద్దరి మధ్య ముఖ్యంగా మూడు అంశాలపై గంటన్నర పాటు చర్చలు జరిగాయి. ఎన్డీఏ లో చేరిక, బీజేపీ తో సీట్ల సర్దుబాటు, ఢిల్లీ పర్యటనపై ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనసేనకు ఇచ్చిన సీట్లు, రెండు పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని సమాచారం. సమన్వయం కోసం ఒక కమిటీ వేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా చర్చలు జరుగు తున్నాయి. బీజేపీతో సీట్ల సర్దుబాటుపై చర్చల తరువాత మొత్తం సీట్లను ఒకేసారి ప్రకటించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. మూడవ ఉమ్మడి సభ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కూడా సమాలోచనలు జరుగుతున్నాయి. ఉమ్మడి మేనిఫెస్టో వెంటనే సిద్ధం చేసి విడుదల చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు వద్దకు ఆశావహులు క్యూ కట్టారు. రెండో జాబితా సిద్ధమవుతోందన్న వార్తల నడుమ తీవ్ర ఉత్కంఠ నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆశావహులంతా చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయన్ను కలుస్తున్నారు. చంద్రబాబు నివాసానికి కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గుమ్మనూరు జయరాం. గౌతు శివాజీ, బండారు అప్పలనాయుడు వచ్చి ఆయన్ను కలిశారు. కళా వెంకట్రావు ఎచ్చెర్ల స్థానాన్ని ఆశిస్తున్నారు. సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. కళా వెంకట్రావు, సోమిరెడ్డికి ఇప్పటి వరకూ క్లారిటీ అయితే రాలేదు. ఇక గౌతు శివాజీ కుమార్తె గౌతు శిరిష వచ్చేసి పలాస టికెట్ ఆశిస్తున్నారు. బండారు సత్యనారాయణ మూర్తి పెందుర్తి టికెట్ ఆశిస్తున్నారు. రామ్మోహనాయుడు వెంట చంద్రబాబు నివాసానికి బండారు అప్పలనాయుడు వచ్చారు. గుమ్మనూరు జయరాం.. గుంతకల్లు స్థానం ఆశిస్తున్నారు. గుమ్మనూరుకు వ్యతిరేకంగా గుంతకల్లులో టీడీపీ కేడర్ ఆందోళన నిర్వహిస్తోంది. రెండో విడత అభ్యర్థుల జాబితాలో తమ పేర్లు ఉంటాయని కళా వెంకట్రావు, గుమ్మనూరు ఆశిస్తున్నారు.

# రాజా వివాదస్పద వ్యాఖ్యలు

చెన్నై/న్యూఢిల్లీ,తమిళనాడుకు చెందిన అధికార డీఎంకే పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఏ రాజా తీవ్ర వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఎన్నడూ ఒక దేశం కాదని, అది ఒక ఉపఖండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. మరోవైపు జై శ్రీరామ్, భారతమాత అనే బీజేపీ సిద్ధాంతాలను తమిళనాడు ఎన్నటికీ అంగీకరించబోదని చెప్పారు. రాజా వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాజాను వెంటనే అరెస్టు డిమాండ్ చేసింది. డీకే నేతలు వరుసగా విద్వేష వ్యాఖ్యలు, భారత్ గుర్తింపును కించపరచడం, భారత విశ్వాసాలను, హిందూ దేవతలను బహిరంగంగా అవమానించడం వారి అజెండాగా మారిందని మండిపడింది. మరోవైపు రాజా వ్యాఖ్యలతో ఏకీభవించడం లేదని, ఎవరైనా మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాల్సిన అవసరం ఉన్నదని కాంగ్రెస్‌ని పేర్కొన్నారు.మధురైలో మంగళవారం జరిగిన ఓ సమావేశంలో రాజా మాట్లాడిన వీడియో వైరల్‌గా మారింది. భారత్ ఎన్నడూ ఒక దేశంగా లేదని, వివిధ ఆచారాలు, సంస్కృతులతో కూడిన ఒక ఉపఖండమని అన్నారు. ‘ఒక దేశం అంటే ఒక భాష, ఒక సంప్రదాయం, ఒక సంస్కృతి ఉంటుంది. అలాంటి లక్షణాలు ఏదైనా ఒక దేశం అవుతుంది’ అని ఉంటే. ‘భారత్ ఒక ఉపఖండం. ఎందుకంటే తమిళం అనేది ఒక జాతి, ఒక దేశం. అదేవిధంగా మలయాళం అనేది ఒక భాష, ఒక జాతి, ఒక దేశం. ఒరియా కూడా ఒక జాతి, ఒక భాష, ఒక దేశం. జాతీయ జాతులన్నీ కలిసి భారత్‌ను ఇలాంటి ఏర్పాటు చేశాయి. కాబట్టి భారత్ ఒక దేశం కాదు, ఉపఖండం’ అని రాజా పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, ఢిల్లీ, ఒడిశా వంటి ప్రాంతాలు స్థానిక సంస్కృతులను కలిగి ఉన్నాయని అన్నారు. ‘మణిపూర్‌లో కుక్క మాంసం తినడం ఒక స్థానిక సాంస్కృతిక అంశం. కశ్మీర్‌లో కూడా ఒక సంస్కృతి ఉంటుంది. ప్రతి ఒక్క సంస్కృతిని గుర్తించాలి. ఒక కమ్యూనిటీ బీఫ్ తింటే, దాన్ని కూడా గుర్తించాలి. అందులో మీ సమస్య ఏంటి? మిమ్మల్ని తినమని అడిగారా? కావున అది వైవిధ్యతలో ఐక్యత. మనలో ఉన్న భిన్నత్వాలను గుర్తించాల్సిన అవసరం ఉంది’ అని రాజా తెలియజేసారు.

భారతదేశం కూడా ఉండదు!

లోక్‌సభ తర్వాత ఎన్నికల తర్వాత తమిళనాడులో ప్రధాని మోదీ చెబుతున్నారని, అలాంటప్పుడు భారతదేశం కూడా ఉండదని రాజా అన్నారు. తాను ఇలా ఎందుకు చెబుతున్నానంటే ‘వారు(బీజేపీ) రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. మీరు మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ఉండదు. దేశంలో రాజ్యాంగం లేకుంటే భారతదేశం కూడా ఉండదు. భారతదేశం లేకుంటే, తమిళనాడు రాష్ట్రం తమిళనాడుగా ఉండదు. మేం విడిపోతాం. భారతదేశానికి ఇది కావాలా?’ అంటూ రాజా మాట్లాడారు.

డీఎంకే నేతల వరుస విద్వేష వ్యాఖ్యలు

డీఎంకే నేత రాజా వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. ఇది మావోయిస్టు సిద్ధాంతమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజా వ్యాఖ్యలు సరైనవేనని అనుకుంటున్నారా? అని ఆ పార్టీ మిత్రపక్ష కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, ఖర్గేలను ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని గతంలో డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యానించారని, ఇప్పుడు రాజా తన వ్యాఖ్యల ద్వారా దేశ విభజనకు పిలుపునిచ్చారని బీజేపీ ఐటీ ఇన్‌చార్జి అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. రాజాను అరెస్టు చేశారు తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి నారాయణ్ సీఎం స్టాలిన్‌ను డిమాండ్ చేశారు. రాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ స్పందిస్తూ రాజా వ్యాఖ్యలను 100 శాతం అంగీకరించబోమని, ఖండిస్తున్నామని ప్రకటించారు. రాముడు అందరి వాడని, కులమతాలు, ప్రాంతాలకు అతీతుడని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

రామాయణం, రాముడు తెలియదు

రాజా తన ప్రసంగంలో రాముడు, భారతమాత గురించి కూడా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ‘వారు(బీజేపీ) చెబుతున్నట్టుగా.. మీరు ఇది దేవుడని, ఇది జై శ్రీరామ్ అని, ఇది భారత్‌మాతాకీ జై అని చెబితే, మేము కానీ, తమిళనాడు గానీ భారతమాత, జైశ్రీరామ్‌ను ఆమోదించబోం’ అని అన్నారు. ‘రాముడికి శత్రువు ఎవరు? సీతతో కలిసి రాముడు అడవులకు వెళ్లాడని మా తమిళ్ టీచర్ చెప్పారు. అతను వేటగాడిని అంగీకరించాడు. సుగ్రీవుడు, విభీషణుడులను సోదరులుగా అంగీకరించాడు. అక్కడ కులం, మతం లేదు. నాకు రామాయణం లేదా రాముడు తెలియదు. నేను దానిని నమ్మను’ అని రాజా తెలియజేసారు.

# సెక్యూరిటీ పెంచాలన్న వినతికి తిరస్కరణ

హైదరాబాద్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. తనకు 4 ప్లస్ 4 గన్ మెన్‌లను కేటాయించాలంటూ శ్రీనివాస్ గౌడ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు ప్రాణ హాని ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్ మంగళవారం విచారణకు రాగా... మాజీ మంత్రి అభ్యర్థనను ధర్మాసనం నిరాకరించింది. ప్రతి ఒక్కరికి ఈ విధంగా కేటాయించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. శ్రీనివాస్ గౌడ్‌కు గన్‌మెన్‌లు అవసరమో లేదో తెలపాలని డీజీపీకి హైకోర్టు ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని డీజీపీని హైకోర్టు ఆదేశిస్తూ... తదుపరి విచారణను మార్చ్ 19కి వాయిదా వేసింది.

# సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర



సింగరేణి భవన్, సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం ఉదయం తనతో సమావేశమైన సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు.నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు,ఈ సందర్బంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషం గా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అధికారుల సంఘం నూతన అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ పెద్దినరసింహులు సారథ్యం లో 12ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టులలో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి వారి కష్టసుఖాలు ఎదిగిన వ్యక్తిగా ఉన్న ఎన్.బలరామ్ ను సంస్థ చైర్మన్ మరియు ఎండిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు. ఆయన సారథ్యంలో కంపెనీ మరెంతగానో అభివృద్ధి చెంది, దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారుసంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు కూడా తగిన ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు ఉచిత లాప్టాప్ లు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు కార్మికులకు మాదిరిగానే ఫ్లీజ్ రియంబర్స్మెంట్ చేయాలని విజ్ఞప్తి చేయగా చైర్మన్ ఈ అంశాలపై పరిశీలించి తగునిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ అన్ని ఏరియాలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న నల్లగొండ రాజకీయం




నల్లగొండ,ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సూర్యాపేటలో మాత్రమే బిఆర్ఎస్ నెగ్గింది. అక్కడా ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి ఒక్కరే గెలిచారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాని బిఆర్ఎస్ నేతలు ఎవరూ పెద్దా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.అసెంబ్లీ ఫలితాల తర్వాత పార్లమెంటుకు సై అన్న నేతలు ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమే అన్న మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొడుకు పోటీకి ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారని సమాచారం. ఇదే సందర్భంలో గుత్తా దూకుడును అడ్డుకునే ప్రయత్నాలు సొంత పార్టీలోనే మొదలయ్యాయి. మరో వర్గం చెక్ పెట్టే ప్రయత్నం చేసిందన్న టాక్ వినిపిస్తోంది. ఎంపీ టికెట్ రాజకీయాలతో ఆ నేతల మధ్య గ్యాప్ మరింత పెరిగిందని అంటున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటానన్న ఆ నేత.. పోటీపై పునరాలోచనలో పడ్డారు. ఇపుడు పార్టీ అధిష్టానంపై ఆ నేత అసంతృప్తితో ఉన్నారా.. లేక పోటీ చేస్తే గెలవమనే భయంతో ఉన్నారా అన్నది చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ దళపతి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను కేవలం సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. దీంతో ఈసారి నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయడం బీఆర్ఎస్ కు సవాల్ గా మారింది. కృష్ణా జలాలపై కాంగ్రెస్‌ను ఏకిపారేసేందుకు నల్లగొండలో కెసిఆర్ సభ పెట్టినా పెద్దగా ఫలితం ఇవ్వలేదు. అయితే తన కొడుకును రాజకీయ రంగ ప్రవేశం చేయించాలని భావించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ, మునుగోడుల నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా అమిత్ వ్యవహరించాడు. పార్లమెంట్ ఎన్నికల్లో తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు గుత్తా సుఖేందర్‌రెడ్డి.. అటు అమిత్ కూడా.. నల్లగొండ ఎంపీగా పోటీ చేయడానికి తాను సిద్ధమంటూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బహిరంగంగానే ప్రకటించారు. ఇదే అదనుగా సుఖేందర్ రెడ్డితో ఉన్న పాత వైరానికి కొందరు నేతలు కొత్త పదును పెట్టారని అంటున్నారు. ఇందులో భాగంగానే నల్లగొండ నుండి పోటీకి కొందరు మాజీల పేర్లను తెరపైకి తీసుకు వచ్చిందట. ఇదంతా అమిత్‌కు టికెట్ రాకుండా చెక్ పెట్టేందుకేనని పార్టీలో టాక్. నల్లగొండ, భువనగిరిలో ఎక్కడ టికెట్ ఇచ్చినా పోటీకి సిద్ధమేనని గుత్తా చెప్పారు. తమకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యేలంతా జట్టు కట్టినందున ఇలాంటి పరిస్థితుల్లో పోటీ చేయడం కంటే.. కామ్‌గా ఉండటమే గౌరవప్రదమని గుత్తా భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో తాజాగా పార్లమెంటుకు పోటీపై గుత్తా పునరాలోచనలో పడ్డారట. కుమారుడి పొలిటికల్ ఎంట్రీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న సుఖేందర్ రెడ్డి ఆశలపై.. సొంత పార్టీ నేతలే నీళ్లు చల్లడాన్ని గుత్తా జీర్ణించుకోలేక పోతున్నారని అంటున్నారు. ప్రస్తుతం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తాను పోటీకి సిద్ధమైతే సహకరించాల్సింది పోయి.. వ్యతిరేకించడం ఏంటని గుత్తా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం. తమను ఉద్దేశ్యపూర్వకంగా వ్యతిరేకిస్తున్న వారితో మాట్లాడి సమన్వయం చేయాల్సిన పార్టీ పెద్దలు కూడా మిన్నుకుండడం పట్ల గుత్తా ఫ్యామిలీ అసంతృప్తితో ఉందని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంటు ఎన్నికలకు కూడా దూకుడు పెంచుతోంది. అయితే బీఆర్ఎస్ లో మాత్రం టికెట్ల గోలతో నేతల మధ్య కోల్డ్ వార్ పిక్ స్టేజికి వెళ్తోందట. దీంతో పార్టీ క్యాడర్ ఆందోళన చెందుతుంది. కాంగ్రెస్ మాత్రం రంగం సిద్దం చేసుకుంది. భువనగిరి, నల్లగొండల్లో పాగా వేస్తామని అంటున్నారు.


# మేనిఫెస్టో కసరత్తులో కాంగ్రెస్

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీ హామీలు అందులో చేర్చినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా యువత, రైతుని దృష్టిలో పెట్టుకుని దీన్ని రూపొందించినట్టు సమాచారం. ప్రస్తుతం రాహుల్ గాంధీ నేతృత్వంలో మధ్యప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతోంది. అక్కడే ఈ మేనిఫెస్టోని విడుదల చేసేందుకు అవకాశాలున్నాయి. 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, కనీస మద్దతు ధరపై చట్టం చేయడం, మహిళా రిజర్వేషన్‌లు, ముస్లింల ఆర్థిక స్థితిగతులను అంచనా వేసే సచార్ కమిటీ ఏర్పాటు లాంటి హామీలు ఇందులో ఉన్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు ఎగ్జామ్స్‌లో పేపర్ లీక్ చేసే వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేలా కొత్త నిబంధనలు తీసుకురానున్నట్టు సమాచారం. మధ్యప్రదేశ్‌లోని బదనావర్ ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ ఎన్నికల హామీలను వెల్లడించే అవకాశముంది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఉంటారని సమాచారం. ప్రస్తుతం ఈ మేనిఫెస్టోని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇంకా ఆమోదించాల్సి ఉంది. ఒక్కసారి ఆమోద ముద్ర పడగానే అధికారికంగా



విడుదల చేస్తారు. ఇందులో కీలకంగా 5 అంశాలపై కాంగ్రెస్ ఫోకస్ చేసింది. ఎప్పటి నుంచో కాంగ్రెస్ కులగుణన గురించి ప్రస్తావిస్తోంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీ ఇచ్చింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే హామీ ఇచ్చే అవకాశాలున్నాయి.

# యాసంగిలో పెరగనున్న వరి దిగుబడి



నిజామాబాద్, ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటిస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలపై చివరిదాక దోబూచులాడుతుండడం అన్నదాతకు శాపమవుతోంది. ఈ సారి కూడా రైతులు వ్యవసాయశాఖ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పంటలను సాగుచేశారు.అన్ని ప్రాజెక్ట్‌ల్లో సాగునీటి నిల్వలు పుష్కలంగా ఉండడం, భూగర్భ జలాల లభ్యత కూడా ఆశించిన మేరకు ఉండడంతో రైతులు యాసంగి పంటలపై పెద్దఎత్తున ఆశలు పెట్టుకొని సాగుకు ఉపక్రమించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వరి కొనుగోలు కేంద్రాలపై స్పష్టమైన విధి విధానాలను, మార్గదర్శకాలను జారీ చేయకపోవడం వరి రైతును తీవ్రనిరాశకు గురిచేస్తోంది. పంట దిగుబడి వచ్చే సమయానికి మరింత గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పంటలను కొనుగోలు చేసే వ్యవహారంపై ప్రభుత్వం కొన్ని నిబంధనలను పకడ్బందీగా అమలు చేయతలపెట్టింది. ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత కానరావడం లేదు. గతంలో లాగా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండకపోవచ్చని అంటున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపైనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ సన్నాహాలు ప్రారంభించింది. జిల్లా వారిగా ధాన్యం దిగుబడి, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలపై సమాచారం సేకరించాలని ఆదేశించింది. యాక్షన్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. యాసంగి దిగుబడి అధికంగా వస్తుందనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. క్రమంలో కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ ప్రకటనలు అయోమయానికి గురి చేశాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో ఈ సారి వరిపంటను రైతులు సాగుచేశారు. భారీ పంటల దిగుబడి లక్ష్యాన్ని నిర్ధారించారు. అయితే వరిపంట ఆశాజనకంగా కనిపిస్తుండడంతో రైతులు ఈ సారి తమ కరువు తీరిపోతుందని ఆనందపడుతున్నారు.ఇదిలా ఉండగా ప్రతియేజిల్లాలో ఖరీఫ్, రబీసీజన్‌లలో ఎక్కువగా రైతులు వరిపంటనే సాగుచేస్తుంటారు. అధికారులు పంట మార్పిడి చేయాలని సూచించినప్పటికీ సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకే వారు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఖరీఫ్, రబీసీజన్‌లలో వరి దిగుబడులు పెద్దమొత్తంలో వస్తున్నందున కొనుగోలు ప్రక్రియకు అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. అయితే ఇప్పటి వరకు సర్కారు కొనుగోలు కేంద్రాల విషయంలో క్లారిటీ ఇవ్వలేదు. మద్దతుధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేకపోవడంతో అన్నదాతలు అయోమయానికి లోనవుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో కందులు, శనగపంట కొనుగోళ్ల విషయమై అధికారుల ప్రకటనలు రైతుల్లో ఆశలు నింపుతున్నాయి. అయితే మద్దతు ధర కన్నా ప్రైవేటు వ్యాపారులు చెల్లించే ధర ఎక్కువగా ఉండడంతో రైతులు ఎటువైపు మొగ్గు చూపాలో తేల్చుకోలేని పరిస్థితి ఎదురుకావచ్చంటున్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారుల వైపే మొగ్గు చూపవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సీడ్,ఫీడ్..సూపర్ గ్రేడ్!

# అక్వా రంగంలో ఏపీ టాప్!



అమరావతి,తీర ప్రాంతాల్లో ప్రారంభింప తలపెట్టిన ఆక్వా ల్యాబులు త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఆక్వా రంగంలో నకిలీ బెడదను అరికట్టేందుకు 27 ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబుల నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం గతంలో శ్రీకారం చుట్టింది. ల్యాబులు ఇప్పటికే పాక్షికంగా పనిచేస్తుండగా పూర్తిస్థాయి కార్యకలాపాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. విదేశీ ఎగుమతులే లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాల ప్రాతిపదికగా ఆక్వా ఉత్పత్తులు ఉండేందుకు వీలుగా పూర్తిస్థాయి పరీక్షలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా కాకినాడలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (ఎస్ఐఎఫ్‌టీ) పర్యవేక్షణలో ఉన్నవిశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఏలూరు, కాకినాడ, కైకలూరు, ఒంగోలు, నెల్లూరుల్లోని ల్యాబులను ఆధునీకరిస్తున్నారు.వాటికి అదనంగా వివిధ ప్రాంతాల్లో 27 ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ50.30 కోట్ల నిధులను కేటాయించింది. ఈ ల్యాబుల్లో సీడ్, ఫీడ్ క్వాలిటీ పరీక్షలతో పాటు మట్టి, నీటి నమూనా పరీక్షలు, పీసీఆర్, మైక్రో బయాలజీ టెస్టులు చేయనున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 7, ఆ తరువాత పశ్చిమ గోదావరిలో 6 ల్యాబులు అందుబాటులోకి రానున్నాయి. శ్రీకాకుళంలో 5, ప్రకాశంలో మూడు, విజయనగరంలో ఒకటి, కృష్ణా జిల్లాలో 5, నెల్లూరులో రెండు ల్యాబులు సేవలందించనున్నాయి. ఈ ఆక్వా ల్యాబులన్నీ వైఎస్సార్ అగ్రి ల్యాబులకు అనుసంధానంగా పనిచేయనున్నాయి.

పకడ్బందీగా ఫిష్ యాక్ట్ అమలు

అక్వా సీడ్ (విత్తనం), ఫీడ్ (మే) వ్యాపార వాణిజ్య కార్యకలాపాలన్నీ ఫిష్ యాక్ట్–2020కి అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ యాక్ట్ అమలుకు మొత్తం 28 విభాగాల నుంచి పర్యవేక్షణ ఉంటుంది. ఆ విభాగానికి సంబంధించిన నిపుణులతో కంట్రోలింగ్ అథారిటీ పనిచేస్తూ ఉంటుంది. ఫీడ్ కంట్రోలింగ్ అథారిటీలు జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ ఉంటాయి. క్షేత్రస్థాయిలో మేత నాణ్యతను సంబంధిత విభాగం అధికారులు ఎప్పటికపుడు పరిశీలిస్తుంటారు. వారి నివేదిక ఆధారంగా నకిలీ, నాసిరకం వాసన గుప్పుమంటే లైసెన్సు తక్షణం రద్దు చేసే అవకాశం ఉంది.

శాస్త్రీయంగా పరిశీలనకు ల్యాబులు

మేతలోని నాణ్యతనూ, నకిలీని శాస్త్రీయంగా పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో లేబరేటరీలు, రాష్ట్ర స్థాయిలో రిఫరల్ ఫీడ్ అనాలసిస్ లేబరేటరీలు ఉంటాయి. ఇతర రాష్ట్రాల నుంచీ, విదేశాల నుంచి దిగుమతి అయ్యే మేతలో నాణ్యత కొరవడినా వాటి విక్రయాలపై నిషేధం విధిస్తారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి దిగుమతులపై ఆంక్షలు విధించే అవకాశం ఉంది. ఈ యాక్ట్ అమల్లోకి వస్తే నాసిరకం, నకిలీ మేతలు అమ్మే వారిపై చట్టరీత్యా కేసులు పెట్టటమే కాకుండా భారీ జరిమానాలు కూడా విధించనున్నారు.

అంతా ప్రభుత్వ పర్యవేక్షణలో..

మేత వ్యాపారం, వాణిజ్యం, వినియోగం అంతా ప్రభుత్వ పర్యవేక్షణలోకి తీసుకురావటం ద్వారా రైతులకు ప్రయోజనం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకించి మార్కెట్లో నాణ్యమైన ఫీడ్ తప్ప మరొకటి లభ్యమయ్యే అవకాశం ఉండదంటున్నారు. దీని వల్ల ఆక్వా రైతులకు పెట్టుబడి తక్కువ కావటంతో పాటు.. దిగుబడి కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న కొద్దీ విదేశీ ఎగుమతులు కూడా పెరుగుతాయనీ, ఆక్వా రంగంలో ఇప్పటికే అగ్రగామి జాబితాలో ఉన్న ఏపీ ముమ్మందు ప్రథమ స్థానంలోకి దూసుకెళ్ళేందుకు ఈ యాక్ట్ దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

# మంత్రి ఆదిమూలపు సురేశ్‌కు అవమానం

ఒంగోలు, సీఎం జగన్ సభలో దళిత మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఘోర అవమానం జరిగింది. ఆదిమూలపు సురేష్‌తోపాటు ఎర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు కూడా అవమానం ఎదురైంది. బుధవారం వెలుగొండ ప్రాజెక్టు వద్ద సీఎం జగన్ సభ నిర్వహించారు. ఈ సభలో వేదికపై ఉన్న మంత్రి ఆదిమూలపు సురేష్, తాటిపర్తి చంద్రశేఖర్‌ను సీఎం జగన్ కిందకు పంపించారు. సీట్లలో కూర్చున్న వారిని లేపి మరీ నిలబెట్టిన జగన్ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పైగా వారి సీట్లలో రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మని కూర్చొబెట్టారు. దీంతో జగన్ ప్రసంగం సాగినంత సేపు మంత్రి సురేష్, చంద్రశేఖర్ నిలబడే ఉన్నారు. కార్యక్రమం జరుగుతున్నది మంత్రి ఆదిమూలపు సురేష్ సొంత నియోజక వర్గంలో అయినప్పటికీ సభా వేదికపై ఆయనకు చోటు లభించకపోవడం గమనార్హం. దీంతో సీఎం జగన్ తీరుపై అంతటా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్–2, గ్రూప్–3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటిచింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 పరీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్–3 పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 న ప్రారంభం కానున్నాయి.తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్–1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకి కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్–1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాలకు పెంచారు.83 'గ్రూప్–2' పోస్టుల భర్తీకి గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పరీక్షా తేదీలను వాయిదా వేస్తూ వచ్చింది గత ప్రభుత్వం. చివరగా నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయగా.. ఎన్నికల షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది జనవరిలో నిర్వహించడానికి రీషెడ్యూల్ చేసింది గత బోర్డ్. అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ కమిషన్ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిన నియమించింది. ఈ క్రమంలో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 పరీక్ష నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్–రిజిస్ట్రార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్టిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ



అధికారి, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 'గ్రూప్–3' ఉద్యోగాల భర్తీకి టీఎస్ పీఎస్సీ 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1363 ఖాళీలను భర్తీ చేయనున్నారు. పలు విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను టీఎస్ పీఎస్సీ భర్తీ చేయనుంది. గ్రూప్–3 పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. టీఎస్‌పీఎస్‌సీ(÷ూఖాఅ) కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల షెడ్యూల్‌ను(ఇలీజీప ÷ూఇఠౖటబ్గీ÷) ఖరారు చేసింది టీఎస్‌పీఎస్‌సీ. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన టీఎస్‌పీఎస్‌సీ తాజాగా ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com